ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 19.05.2024 సమయం : 1905గంటలు

ముఖ్యాంశాలు

1.దేశంలో అవినీతి కి పాల్పడే ప్రతి వ్యక్తిని జైలుకి పంపించి తీరతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2.లోక్ సభ ఎన్నికల్లో అయిదో విడత పోలింగ్ రేపు ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 49 నియోజకవర్గాలలో జరగనుంది.

3.ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్య సభ సభ్యురాలు స్వాతి మాలివాల్ వివాదంపై బిజేపికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

4.నైరుతి రుతు పవనాలు ఈరోజు నికోబార్ దీవులు చేరుకున్నాయి. ఈ నెల 31 నాటికి కేరళ తీరం దాట వచ్చునని వాతావరణ శాఖ తెలియచేసింది.

REV PM - WEST BENGAL: భారతీయ జనతా పార్టీ జూన్ 4 తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, అవినీతిపరులందరినీ జైలుకి పంపుతుందని సీనియర్ బిజెపి నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు పశ్చిమబెంగాల్ పురులియ లోక్ సభ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో

ప్రసంగిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ దళితులను, పట్టించుకోలేదని, ఢిల్లీలో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వస్తే వారి రిజర్వేషన్లు లాగేసుకుంటుందని మోదీ ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మత ప్రాతిపదికన రిజర్వేషన్లను సమర్థించలేదని ప్రధానమంత్రి తెలియచేశారు.

EVE POLLING - FIFTH PHASE: రేపు ఐదో దశ లోకసభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 49 నియోజకవర్గాలకు ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటి వరకు 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 379 పార్లమెంట్ స్థానాలకు నాలుగుదశల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా,ఎటువంటి అడ్డంకులు లేకుండా ముగిశాయి. లోక్సభ ఐదవ దశ ఎన్నికలు రేపు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆరు రాష్ట్రాలు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న 49 నియోజకవర్గాలకు ఈ దిశలో ఎన్నికలు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్ 14 స్థానాలు, మహారాష్ట్ర 13, పశ్చిమ బెంగాల్ 7, ఒడిస్సా బీహార్లలో ఐదు స్థానాలు చొప్పున, జార్ఖండ్ 3, జమ్మూ కాశ్మీర్, లడాక్ లలో ఒక స్థానం చొప్పున ఈ దశలో ఎన్నికలు జరుగుతాయి. ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. ఈ దశలో ప్రముఖ బిజెపి నేతలు, కేంద్ర మంత్రులు రాజ్నాథ్ సింగ్, పియుష్ గోయల్, స్మృతి ఇరానీ, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, కేఎల్ శర్మ , నేషనల్ కాన్ఫరెన్స్ నుండి ఓమర్ అబ్దుల్లా, ఎల్జెపి నుంచి చిరాగ్ పాస్వన్ పోటీలో ఉన్నారు. 94,732 పోలింగ్ కేంద్రాలకు గాను తొమ్మిది లక్షల 47 వేల మంది పోలింగ్ ఆఫీసర్లను నియమించారు. ఒడిశాలో 35

అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా రేపు ఎన్నికలు జరుగుతాయి. ఈ దశలో 8.95 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు వీరిలో 4.69 కోట్ల మంది పురుషులు 4.26 కోట్లమంది మహిళలు 5409 ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అక్రమ మద్యం, డ్రగ్స్ నగదు కానుకల రవాణా జరగకుండా నివారించేందుకు *216 అంతర్జాతీయ సరిహద్దు check posts 565 అంతర్ రాష్ట్ర check ఏర్పాటు చేశారు.* ఇప్పటివరకు 23 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 379 పార్లమెంట్ స్థానాలకు నాలుగు దశల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

AAP PROTEST

-న్యూఢిల్లీలో ఈ రోజు జైల్ భరో నిరసనలో భాగంగా బీజేపీ ప్రధాన కార్యాలయం వైపు వస్తున్న ఆమ్ఆద్మీ పార్టీ కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు నిర్బదించారు. సెంట్రల్ ఢిల్లీ, డీసీపీఎం హర్షవర్ధన్ విలేఖర్లతో మాట్లాడుతూ..డీడీయూ మార్గ్ లో సీఆర్ పీసీ చట్టం కింద -144 సెక్షన్ విధించామని, ఏ విధమైన నిరసనలు చేయడానికి అనుమతి లేదని అన్నారు. ఈ నిరసనలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ప్రధాన కార్యాలయం బయట భద్రతా బలగాలను ఏర్పాటు చేశామని అన్నారు.

ఆప్ నేతలపై బీజేపీ ప్రతికార చర్యలను ప్రారంభించిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ ...ఆప్ నేతలందరినీ ఒకరి తర్వాత ఒకరిని జైలుపాలు చేసి పార్టీ

ఖాతాల్ని స్తంభింపచేసే అవకాశం  ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

--ఎన్.ఎస్.డి

SITఫ ఆంధ్రప్రదేశ్ లో పోలింగ్ అనంతర చెలరేగిన హింసపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ రోజు కూడా తన దర్యాప్తును కొనసాగించింది. పోలింగ్ రోజున, మరుసటి రోజుల్లో హింస చెలరేగిన పల్నాడు జిల్లాలోని నర్సారావు పేట్ పట్టణంలో బృందం సభ్యులు పర్యటించారు. బృంద సభ్యులు పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ సందర్శించి..అక్కడి రికార్డులను సీసీటీవీ ఫుటేజ్ లను విశ్లేషించారు. కాగా..మరొక బృందం తిరుపతిలో పోలింగ్ కు సంబంధించిన హింసపై దర్యాప్తు జరిపింది. వారు శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయ క్యాంపెస్ పోలీసు ఠానాను సందర్శించి అక్కడ హింసకు సంబంధించి నమోదైన కేసుల వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు.  పోలింగ్ జరిగిన మే 13వ తేదీన పల్నాడు , అనంతపూర్, తిరుపతి జిల్లాల్లో చెలరేగిన హింసాత్మక సంఘటనలపై దర్యాప్తు చేయడానికి ఏర్పాటైన 13 మంది ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు వినీత్ బ్రిజిలాల్ నేతృత్వం వహిస్తున్నారు.

MONSOON – ONSET: నైరుతి రుతుపవనాలు దక్షిణ ప్రాంతంలోని నికోబార్ దీవులలో ఈరోజు ప్రవేశించాయి. భారతదేశ వ్యవసాయ, ఆర్థిక వ్యవస్థకు ఆధారమైన ఈ రుతుపవనాలు మాల్దీవులలో కొన్ని ప్రాంతాలు, కోమోరిన్ ప్రాంతంలోను, దక్షిణ బంగాళాఖాతంలో కొన్ని ప్రాంతాలు, అండమాన్ దీవులలో

ఋతుపవనాలు విస్తరించాయని వాతావరణ శాఖ తెలియజేసింది. వార్షిక వర్షపాతం మే 31వ తేదీకి కేరళ చేరుకుంటుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

IMD-EVE: ఈరోజు రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ గుజరాత్ పంజాబ్ హర్యానా చండీగఢ్ ఢిల్లీ మధ్యప్రదేశ్ కేరళ తమిళనాడులో తీవ్రమైన వేసవి వేడి నెలకొంది వాయువ్య భారత దేశంలోనూ తూర్పు మధ్య రాష్ట్రాల్లోనూ రానున్న ఐదు రోజులపాటు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ సరిచేస్తుంది. మాల్దీవుల వద్దకు నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం వరకు వ్యాపించాయని రానున్న మూడు రోజులపాటు దక్షిణ ద్వీపకల్ప రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల కింద ప్రాంతాలు సిక్కిం అస్సాం మేఘాలయాలో కూడా భారీ వర్షాలు కురుస్తాయి బుధవారం నాడు నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది మరోపక్క దేశ రాజధాని ఢిల్లీలో తీవ్రమైన వేసవి వేడి నెలకొని 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

LADAKH PILGRIMS-HAJ: ladakh నుంచి 335 మంది హజ్ యాత్రికుల బృందం ఈరోజు మక్కాలో ఉమ్రా పూర్తి చేసింది దీనితో హజ్ యాత్రలో ఒక కీలకమైన మైలురాయి నమోదయిందని లడఖ్ హజ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ మజాజ్ తెలియజేశారు. లడాఖ్ యాత్రికులు సురక్షితంగా ఉమరా పూర్తి చేసుకోవడంతో కుటుంబాలకు ఎంతో ఊరట కలిగిందని 43 రోజుల హాజీయాత్ర తర్వాత వారు ఇంటికి తిరిగి వస్తారని ఆయన చెప్పారు

శ్రీనగర్ లడఖ్ కమిటీల మధ్య సమన్వయంతో సజావుగా నిరాటంకంగా ఈ హజ్ యాత్ర పూర్తి చేయించామని ఆయన చెప్పారు.

SOUTH AFRICA ELECTION: సౌత్ ఆఫ్రికా లో 1994 నుంచి 30 ఏళ్ళు అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కు,ఈనెల జరగనున్న ఎన్నికలు గట్టి పోటీ ఇవ్వనున్నాయి. ఓటర్లు కొత్త జాతీయ అసెంబ్లీని, ప్రాంతీయ అసెంబ్లీని ఎన్నుకోనున్నారు. జాతీయ అసెంబ్లీ అభ్యర్థుల ఆ దేశ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. సౌత్ ఆఫ్రికా దేశ అధ్యక్షుడు Cyril Ramaphosa మే 29న జరిగే ఎన్నికలు తనని తిరిగి ఎన్నుకునేలా చేస్తాయని ఆశాభావంతో ఉన్నారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కంటే తక్కువ ఓట్లు గెలుచుకుంటే 71 సంవత్సరాల రామఫోసా సహాగస్వామ్య పార్టీల సహాయం తీసుకోవాలసి ఉంటుంది. John Steenhuisen నేతృత్వంలోని ప్రత్యర్థి పార్టీ డెమోక్రటిక్ ఎలియన్స్ పార్టీ 2019 ఎన్నికలలో 22 % ఓట్లు గెలుచుకుంది. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 62% గెలుచుకుంది.

CONGO-COUP: డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో దేశంలో అధ్యక్షుడు ఫిలిక్స్ Tshisekedi ని పదవీచ్యుతుడ్ని చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని తాము భంగపరిచామని ఆదేశ సైన్యం ప్రకటించింది కాంగో కి చెందిన తీవ్రవాదులు విదేశీ పోరాట వాదులు రాజధాని Kinshasa లో ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రయత్నించారని సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ సిల్వైన్ ఎకంగే చెప్పారు. అనేకమంది అనుమానితులను నిర్బంధించారని దేశంలో పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉందని ఆయన చెప్పారు. ఆ దేశ అధ్యక్షుడికి సన్నిహిత

అనుచరుల ఇళ్ల పైన ఈ ఉదయం దాడులు జరిగినట్లు సైనిక ప్రతినిధి తెలియచేశారు. సైనిక దుస్తులు ధరించిన 20 మంది దుండగులు అధ్యక్షుడి సహచరుడి నివాసం పై దాడి చేయడంతో ఎదురు కాల్పులు జరిగాయని తెలుస్తోంది. ఈ పరిస్థితి పైన దేశ అధ్యక్షుడు ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.

REV. EVE. IPL: ఐపీఎల్ క్రికెట్లో హైదరాబాదులోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ జట్టు సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుకు 215 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది ముందు బ్యాటింగ్ చేసిన పంజాబీ షర్టు ఐదు వికెట్లు కోల్పోయి 20 ఓవర్లలో 214 పరుగులు చేసింది వరుసగా పదవ సంవత్సరం పంజాబ్ జట్టు ఐపిఎల్ ప్లే ఆఫ్ కి అర్హత సంపాదించడంలో విఫలం కాగా సన్రైజర్స్ హైదరాబాద్ ఈ మ్యాచ్లో విజయం ద్వారా రెండు పాయింట్లు సాధించి పాయింట్లు పట్టికలో రెండవ స్థానంలో నిలవాలని ఆదేశిస్తుంది హైదరాబాద్ జట్టు ప్రస్తుతం కోల్కత్తా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్ అనంతరం మూడవ స్థానంలో నిలిచింది ఇంకొద్ది సేపట్లో గౌహతిలో జరగనున్న మరొక మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ టు కోల్కత్తా నైట్ రైడర్స్ తో తలపడుతుంది. రాయల్ చాలెంజెస్ బెంగళూరు కోల్కతా నైట్ రైడర్స్ రాజస్థాన్ రాయల్స్ సన్రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్ ఇప్పటికే చేరుకోగా చెన్నై సూపర్ కింగ్స్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.

Shooter Manu Bhaker: భోపాల్ లో జరుగుతున్న ఒలింపిక్ సెలక్షన్ ట్రయల్స్ రైఫిల్ పిస్టల్ పోటీలో ఒలింపిక్ పతక విజేత మను భాకర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీలో విజయం సాధించారు. ఈ ట్రైల్స్ లో మను విజయం

సాధించడం ఇది నాలుగో సారి. అంతకుముందు మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ పది మీటర్ల ఎయిర్ పిస్టల్ మొదలైన వాటిలో ఆమె విజయం సాధించారు.

NEW AAP PROTEST: Delhi police has detained several Aam Aadmi Party workers marching towards BJP headquarters in the national capital as part of Jail Bharo protest. Talking to media, DCP Central Delhi, M Harsha Vardhan said restrictions under Section 144 of CrPC have been imposed on DDU Marg, and there is no permission for any kind of protest. Security was enhanced outside BJP headquarters in view of the protest. Addressing the gathering at AAP headquarters ahead of leading the protest march, Delhi Chief Minister Arvind Kejriwal accused BJP of starting a vendetta against AAP leaders. He expressed apprehension that in the coming days, AAP leaders might be arrested and party accounts may be frozen. Delhi Traffic Police had earlier issued an advisory that traffic will remain heavy at DDU Marg, IP Marg, Minto Road and Vikas Marg. Delhi Metro Rail Corporation said that entry and exit at ITO Metro station will remain closed till further notice.

BJP-AAP: BJP today claimed that Aam Aadmi Party is falsely accusing it for the incident of alleged misconduct of Delhi Chief Minister Arvind Kejriwal’s PA Bibhav Kumar with AAP MP Swati Maliwal. Addressing the media, Delhi BJP President Virendra Sachdeva said BJP has no role in this matter. He said, Swati Maliwal is AAP’s MP and the PA of her own party’s convener had misbehaved with her. He also asked why Mr. Kejriwal is silent on Swati Maliwal's incident!